# తక్షణ సాయంలోనూ మెలిక



### 'పొదుపు' డబ్బుతో నిర్వాసితులకు పారితోషికం..?

### స్వచ్ఛందంగా తరలివెళ్తేనే సాయమంటున్న వైనం

సిటీబ్యూరో, అక్టోబర్ 3 ( నమస్తే తెలంగాణ) : మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పొదుపు సంఘాలకు సర్కార్ రుణాలు అందిస్తుంటుంది. ఈ డబ్బులు వారిని ప్రగతి పథంలోకి నడిపించేలా ఉపయోగించాల్సి ఉంటుంది. కానీ రేవంత్ సర్కార్ మరో ఎత్తుగడకు శ్రీకారం చుట్టబోతున్నట్టు తెలుస్తున్నది. మూసీ పరీవాహక ప్రాంతాల్లో గూడు వదులుకుంటే రూ. 25వేల పారితోషికమని సర్కారు ప్రకటించింది. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయితే నిర్వాసితులకు ఇచ్చే రూ.25వేలు.. మహిళ పొదుపు సంఘాల సొమ్ము నుంచి మంజూరు చేయించడానికి అధికారులు యోచిస్తున్నారు. గూడు కోల్పోయి రోడ్డున పడ్డవారికి చేయాల్సిన సాయం తక్షణం అందించాల్సి ఉంటుంది. కానీ సర్కార్ ఆ విధంగా చేయకుండా రూ.25వేల పారితోషకాన్ని మహిళా పొదుపు సంఘాల నుంచి ఇప్పించేలా ప్రణాళికలు చేస్తున్నది. అయితే మహిళా సంఘాల పొదుపు డబ్బులను మూసీ నిర్వాసితులకు కేటాయించాలనుకోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. హైదరాబాద్‌లో రెవెన్యూ అధికారులు రెడ్ మార్క్ చేసిన నిర్మాణాలు 945. మొత్తం నిర్మాణాలు 1595. ఈ లెక్కన ఒక్కో ఇంటికి రూ.25వేలు అనుకుంటే 3,98,7500 రూపాయలు అవసరం పడుతుంది. ఇక రంగారెడ్డి, మేడ్చల్‌లో మరో కోటిన్నర అవసరం ఉంటుంది. ఈ మొత్తాన్ని మహిళా పొదుపు సంఘాల నుంచి లబ్ధిదారులకు మళ్లించనున్నారు. దీనిపై మహిళా సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. అయితే ఈ పారితోషికం స్వచ్ఛందంగా నిర్వాసితులు ఖాళీ చేస్తేనే వర్తిస్తుందని చెప్పడం కొసమెరుపు.

కనబడుట లేదు



కుకుల్లవరపు ఆకాష్
వయస్సు: 32 సం॥లు
మతిస్థిమితం లేక ఇంటి నుండి వెళ్లిపోయినాడు.
ఆచూకీ తెలిసినవారు తెలియపరచగలరు.
తండ్రి: శ్రీకాంత్ – 9949220429

# ఊహల నగరానికి మెట్రోనా?

## ఫోర్త్ సిటీకి మార్గం తప్పడు నిర్ణయం: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

హైదరాబాద్, అక్టోబరు 3 (నమస్తే తెలంగాణ) : మెట్రోను అభివృద్ధి చెందిన ప్రాంతాలకు కాకుండా ఊహల నగరానికి ప్రతిపాదిస్తున్నారని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఊహల్లో విహరిస్తున్నాడని, రూపమే లేని ఫోర్త్ సిటీకి మెట్రోను ప్రతిపాదించడం దానిలో భాగమేనని అన్నారు. హైదరాబాద్ ఉత్తర ప్రాంతంలో ప్రజల డిమాండ్ మేరకు మెట్రో రైలు తీసుకురావాలని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో మెట్రో రైలును రాయదుర్గం నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు, బోయినపల్లి, సుచిత్ర, కొంపెల్లి మీదుగా కండ్లకోయ వరకు మెట్రోను తీసుకువెళ్లాలని అప్పటి సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. రద్దీ ఉన్న, ఇప్పటికే అభివృద్ధి చెందిన ప్రాంతాలను కాదని ఊహల్లోని ఫోర్త్ సిటీ వరకు మెట్రో వేయాలని సీఎం నిర్ణయాన్ని ఆయన తప్పు పట్టారు. గురువారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా బోయినపల్లి, సుచిత్ర, కొంపల్లి నుంచి కండ్లకోయ వరకు మెట్రో కావాలని స్థానిక ప్రజల ఆకాంక్షను అప్పటి సీఎం కేసీఆర్, మున్సిపల్ శాఖ



మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకవెళితే మెట్రో వేయడానికి కన్సల్టెన్సీని నియమించారని, ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ రూట్‌ను రద్దు చేసి రూపంలేని ఫోర్త్ సిటీకి మెట్రోను ప్రతిపాదించారని అన్నారు. మేడ్చల్ ప్రాంతంలో మెట్రో రైలు కోసం అక్కడి ప్రజలు స్వచ్ఛందంగా జేఏసీగా ఏర్పడి పోరాడుతున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి గతంలో ఎంపీగా పోటీ చేసిన సమయంలోనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి మెట్రో అవసరం ఉందని ఎన్నికల ప్రచారంలో చెప్పారని గుర్తు చేశారు. కానీ హామీని మరిచి అక్కడికి రావాల్సిన మెట్రోను రద్దు చేశారన్నారు. రేవంత్ రెడ్డి నిర్ణయాలను తాము ఉపేక్షించమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల పోరాటానికి తమ మద్దతు ఉంటుందన్నారు. మెట్రో పనులు చేపట్టాలని మెట్రో ఎండీని కూడా కలిసినట్లుగా ఆయన తెలిపారు.

రెండో దశ మెట్రో పనులకు రూ.24 వేల కోట్లు అంచనా వ్యయం అని చెప్పి బడ్జెట్‌లో కేవలం రూ.1100 కోట్లు కేటాయించిందని కేపీ వివేకానంద్ విమర్శించారు. ఈ నిధులు ఏ మూలకు సరిపోవన్నారు. ఫోర్త్ సిటీ అంటే కల్పిత నగరమని, పేపర్‌పైన లేని నగరం ఫోర్త్ సిటీకి మెట్రోను రేవంత్ రెడ్డి తీసుకువెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోర్త్ సిటీ సీఎం రేవంత్ రెడ్డి ఊహల నగరమని, దీని గురించి హైదరాబాద్ నగరాన్ని సీఎం విస్మరిస్తున్నారని ధ్వజమెత్తారు. సీఎం నిర్ణయాలు హాస్యాస్పందంగా ఉన్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు.

# హత్య చేసి.. కట్టుకథ అల్లి..

### సర్దార్ గురుప్రీత్‌సింగ్ మృతి కేసులో ట్విస్ట్

### సీసీ ఫుటేజీలో బయటపడ్డ హత్య దృశ్యాలు

### ప్రధాన నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

### పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం గాలింపు



గురుప్రీత్‌సింగ్(ఫైల్)

వెంగళరావునగర్, అక్టోబర్ 3 : మద్యం తాగే క్రమంలో జరిగిన చిన్న గొడవతో హత్య చేసి.. మెట్లెక్కబోతు జారిపడగా.. కడుపులో కత్తి గుచ్చుకుని చనిపోయాడని కట్టుకథ అల్లారు.. నిందితులు చెప్పన్న మాటల్లో అనుమానం వచ్చి సీసీ ఫుటేజీలు పరిశీలించగా హత్య దృశ్యాలు బయటపడ్డాయి. ప్రధాన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకోగా.. మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. ఎస్ఆర్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. బల్కంపేట్‌కు చెందిన సర్దార్ గురుప్రీత్‌సింగ్ (26) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఇటీవలే తన ఉద్యోగాన్ని మానేశాడు. మంగళవారం సాయంత్రం కృష్ణానగర్‌లోని ఓ మద్యం దుకాణం వద్ద పెదనాన్న కుమారుడు ఆటోట్రాలీ డ్రైవర్‌గా పనిచేసే సర్దార్ బల్వీర్ సింగ్‌ను కలిశాడు. అక్కడ అప్పటికే బల్వీర్ సింగ్ స్నేహితులు ఇద్దరు, ఏఆర్ కానిస్టేబుల్ సాయి ఉన్నారు. ఈ ఐదుగురు కలిసి మద్యం తాగారు. కానిస్టేబుల్ సాయి సిగరెట్ కాల్చుతుంటే..గురుప్రీత్‌సింగ్ తనకు వాసన పడదని అభ్యంతరం చెప్పగా.. ఇద్దరి మధ్య గొడవ జరిగింది. అక్కడ నుంచి అమీర్‌పేట్ చెన్నై షాపింగ్ మాల్ వెనక వైపు కుమ్మరబస్తీకు వెళ్లే మార్గం వద్ద ఓ వైన్‌షాపు వద్ద కూర్చుని మద్యం తాగారు. మళ్లీ కానిస్టేబుల్ సాయి సిగరెట్ కాల్చుతుండగా..గురుప్రీత్‌సింగ్ అభ్యంతరం చెప్పి అతని బైక్ కీస్‌ను లాక్కున్నాడు. బైక్ కీస్ ఇవ్వకపోవడంతో ఆవేశానికిలోనైన బల్బీర్‌సింగ్ ఒక్కసారిగా గురుప్రీత్‌సింగ్‌ను కత్తితో కడుపులో పొడిచాడు. అనంతరం అమీర్‌పేట్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చేర్పించగా..చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసిన ఎస్ఆర్‌నగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తమ ఇంటి మెట్లపై నుంచి జారిపడ్డాడని..పడిన సమయంలో నడుముకు ఉన్న కంజర్(కత్తి) కడుపులో గుచ్చుకోవడంతో గాయపడి.. చికిత్స పొందుతూ మృతి చెందాడంటూ మృతుడి తండ్రికి ఫోన్‌చేసి చెప్పారు. కొంతమంది బస్తీ నాయకులతో పోలీసుస్టేషన్‌కు వచ్చి కూడా నిందితుడు కట్టుకథ వినిపించారు. అనుమానం వచ్చిన పోలీసులు సీసీ పుటేజ్‌లను పరిశీలించారు. అందులో అమీర్‌పేట్ కుమ్మరబస్తీలోని ఓ భవనంలోని సీసీ కెమెరాలో కత్తితో పొడిచి హత్య చేస్తున్న దృశ్యాలు బయటపడ్డాయి. వెంటనే ప్రధాన నిందితుడు బల్వీర్ సింగ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా .. తానే హత్య చేసినట్టు ఒప్పుకున్నాడు. స్నేహితుడు ఏఆర్ కానిస్టేబుల్ సాయితో గొడవపడ్డాడని..ఆవేశంలో తాను ఈ హత్య చేసినట్టు నేరాన్ని అంగీకరించాడు. పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## జానీ మాస్టర్‌కు మధ్యంతర బెయిల్

రంగారెడ్డి జిల్లా కోర్టులు, అక్టోబర్ 3(నమస్తే తెలంగాణ): తెలుగు చలనచిత్ర ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ తన అసిస్టెంట్‌పై లైంగికదాడికి పాల్పడిన కేసులో నాలుగు రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ రంగారెడ్డి జిల్లా పోక్సో కోర్టు ఉత్తర్వులు జారీచేసింది. కొంత కాలంగా చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న జానీమాస్టర్‌కు జాతీయ ఉత్తమ నృత్యదర్శకుడిగా అవార్డు వచ్చిందని.. ఈ కార్యక్రమం ఢిల్లీలో ఈనెల 7న ఉన్నందున అయిదురోజుల పాటు బెయిల్ ఇవ్వాలని కోరగా న్యాయస్థానం నాలుగు రోజుల పాటు ఈనెల 6 నుంచి 9 వరకు బెయిల్ మంజూరు చేసింది. పదవ తేదీన ఉదయం 10.30గంటలకు కోర్టులో లొంగిపోవాలని, మీడియాతో కేసు గురించి మాట్లాడవద్దని, రూ.2లక్షల పూచికత్తు సమర్పించాలనే షరతులతో బెయిల్ మంజూరు చేసింది.

## బాలికపై వీధికుక్కల దాడి

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 3 : బోయిగూడలోని బర్లబాలయ్య దొడ్డి, వేంకటేశ్వర దేవాలయ సమీపంలో గురువారం ఏడేండ్ల బాలికపై వీధి కుక్కలు దాడి చేశాయి. పాఠశాలకు సెలవు ఉండడంతో వీధిలో ఆడుకుంటున్న బాలికపై వీధి కుక్కలు దాడిచేశాయి. దీంతో కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో వచ్చిన ఓ మహిళ ఆ బాలికను కుక్కలబారి నుంచి కాపాడింది. తమ బస్తీలో ఓ వ్యక్తి వీధి కుక్కలకు ప్రతిరోజూ మాంసాహారం పెడుతున్నాడని, దానికి అలవాటై ప్రజలపై దాడికి పాల్పడుతున్నాయని స్థానికులు గాంధీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## మానసిక వికలాంగ బాలికపై లైంగికదాడి

### ఐదుగురు బాలలు జువైనల్‌హోంకు..

సైదాబాద్, అక్టోబర్ 3 : మానసిక వికలాంగ బాలికపై లైంగికదాడికి పాల్పడి, మరో బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనలో ఐదుగురు బాలలను పోలీసులు అదుపులోకి తీసుకుని జువైనల్‌హోంకు తరలించారు. సైదాబాద్ పోలీసుల కథనం ప్రకారం...సైదాబాద్ సరస్వతీనగర్ కాలనీలో స్వాంతన ఉమెన్స్ డీ అడిక్షన్ అం డ్ రీహబీలేషన్ సెంటర్‌ను ఓ మహిళ నిర్వహిస్తున్నది. ఇందులో మానసిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న జనగామకు చెందిన బాలిక(15), మల్కాజిగిరికి చెందిన బాలిక(14) చికిత్స పొందుతున్నారు. వీరిద్దరు గత నెల 24న సెంటర్ గ్రిల్స్ ద్వారా తలుపు తెరుచుకొని పారిపోయారని ఆ సెంటర్ డైరెక్టర్ సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. అయితే మరుసటి రోజు పారిపోయిన బాలికలు తిరిగిరావడంతో పోలీసులకు సమాచారం అందించారు.

సైదాబాద్ సెంటర్ నుంచి బయటకు వెళ్లిన బాలికలు జనగామకు వెళ్లారు. అందులో ఓ బాలిక బస్టాండ్‌లో ఉన్న పాన్ షాపు యజమాని ఫోన్ తీసుకొని .. తనకు పరిచయం ఉన్న యువకుడికి ఫోన్ చేయగా.. అతను వచ్చి ఆమెను బైక్‌పై తీసుకువెళ్లాడు. మరో బాలిక (14) అక్కడే ఉన్నది. గమనించిన పాన్ షాపులో ఉండే మైనర్, బేకరిలో ఉండే మైనర్.. బాలికను బస్టాండ్ వెనకకు తీసుకువెళ్లి లైంగికదాడికి పాల్పడ్డారు. అనంతరం బాలికను తీసుకుని బస్టాండ్‌కు రాగా మరో బాలిక వచ్చింది. వారిద్దరిని హైదరాబాద్‌లో దించి రావాలని స్నేహితులైన ముగ్గురు బాలలకు చెప్పగా.. వారు వారిని తీసుకుని బయలుదేరారు. మార్గమధ్యలో ఆ ముగ్గురు.. బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారు. సెంటర్‌కు వచ్చిన బాలికలను నిర్వాహకులు ఎక్కడికి వెళ్లారని ఆరా తీయగా, పొంతనలేని సమాధానాలు చెప్పడంతో భరోసా కేంద్రాన్ని ఆశ్రయించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. నిర్వాహకుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఆ ఐదుగురు బాలలను అదుపులోకి తీసుకున్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు.. ట్రాఫిక్ ఆంక్షలు

సిటీబ్యూరో, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ): మల్లంపేట్ బస్టాప్ నుంచి హనుమాన్ ఆలయం వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనుల కారణంగా 20 రోజులపాటు ఆ రూట్‌లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయెల్ డేవీస్ తెలిపారు. ఈ ఆంక్షలతో ప్రభావం పడే రూట్లలో వెళ్లే సాధారణ ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ప్రత్యామ్నాయ రూట్లలో వెళ్లాలని సూచించారు. బాచుపల్లి నుంచి ఓఆర్ఆర్(ఎగ్జిట్ 4ఏ) వైపు వెళ్లే వాహనాలను మల్లంపేట్ బస్టాప్ వద్ద మళ్లిస్తారు. ఓఆర్ఆర్ నుంచి బాచుపల్లి వైపు వచ్చే వాహనాలను మల్లంపేట్ ఎంట్రీ రోడ్డు, ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులోకి మళ్లిస్తారని తెలిపారు.

# సాయి సూర్య మోసం

### మహేశ్‌బాబును బ్రాండ్ అంబాసిడర్‌గా చూపించి..

### ఎన్ఆర్ఐకి రూ. 3.63 కోట్ల టోకరా

### 'సాయి సూర్య డెవలపర్స్' నిర్వాహకుడిపై కేసు

సిటీబ్యూరో, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ): ప్రకటనల్లో నటుడు మహేశ్ బాబును బ్రాండ్ అంబాసిడర్‌గా చూపించి.. ఓ రియల్ ఎస్టేట్ నిర్వాహకుడు ఎన్ఆర్ఐకి రూ. 3.63 కోట్ల మోసం చేశాడు. పోలీసుల కథనం ప్రకారం.. జుబ్లీహిల్స్‌లో నివాసముండే బత్తుల అచ్యుతా సింగ్ నైజీరియా దేశంలో స్థిరపడ్డాడు. యూకేలో ఉన్న తన కూతురి పేరిట హైదరాబాద్‌లో మంచి ప్రాపర్టీ కొనాలని భావించాడు. ఇంటర్‌నెట్‌లో సెర్చ్ చేయగా, సాయి సూర్య డెవలపర్స్‌కు సంబంధించిన భారీ ప్రకటనలు కనిపించాయి. అందులో ఫిలిం స్టార్ మహేశ్ బాబుతో ప్రకటనలు ఉండటమే కాకుండా, బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నాడని చూసి ఆకర్షితుడయ్యాడు. నవంబర్ 2021లో హైదరాబాద్‌కు వచ్చి గచ్చిబౌలిలోని సాయి సూర్య డెవలపర్స్ కార్యాలయానికి తన దగ్గరి బంధువు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి వెళ్లి సంస్థ నిర్వాహకుడు సతీశ్ చంద్ర గుప్తాను కలిశాడు. అక్కడే ఉన్న మార్కెటింగ్ ఏజెంట్ కరీం అన్ని విషయాలు వారికి వివరించాడు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మాసాన్‌పల్లి గ్రామ పరిధిలోని సంస్థకు చెందిన 'నేచర్ కౌంటీ' వెంచర్‌లో (17,19,18,28 నంబర్ ప్లాట్‌లలో) 2,150 గజాల స్థలాన్ని రెండు వేర్వేరు అగ్రిమెంట్ల ద్వారా రూ. 3.63 కోట్లకు తీసుకునేందుకు ఒప్పందం చేసుకున్నాడు. కొన్నాళ్ల తరువాత ఆన్‌లైన్‌లో తెలంగాణ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విభాగం వెబ్‌సైట్‌లో తనిఖీ చేసుకోవడంతో తనకు అగ్రిమెంట్ చేసిన నాలుగు ప్లాట్లు పొట్టి వెంకటేశ్వరరావు, రాజమౌళి పేరుతో రిజిస్ట్రేషన్ అయిన విషయాన్ని గుర్తించాడు. తనకు అగ్రిమెంట్ చేయకముందే వాళ్లకు రిజిస్ట్రేషన్ చేసి ఉండడాన్ని చూసి షాక్‌కు గురయ్యాడు. దీనిపై సంస్థ యజమాని సతీశ్‌చంద్ర గుప్తాను నిలదీయడంతో, వాళ్లిద్దరూ ఇన్వెస్టర్స్ అంటూ.. 'మీరు పూర్తిగా నగదు చెల్లించిన తరువాత వారితో మీ పేర్లపైకి రిజిస్ట్రేషన్ చేయిస్తా'నని నమ్మించాడు. ఈ మాటలు నమ్మిన అచ్యుత సింగ్ మిగతా మొత్తం కూడా చెల్లించి.. రిజిస్ట్రేషన్ తేదీని నిర్ణయించుకున్నాడు. 2022 జనవరిలో నైజీరియా నుంచి హైదరాబాద్‌కు చేరుకున్నాడు. కూతురిని యూకే నుంచి హైదరాబాద్‌కు పిలిపించి.. సాయి సూర్య డెవలపర్స్ యజమానిని కలిశారు. 'మీ పేరుతో డాక్యుమెంట్లు, చలాన్లు తయారయ్యాయి.. నేను సంతకం పెట్టి మీకు ఇస్తున్నా.. సదాశివపేటలోని సబ్ రిజిస్ట్రేషన్‌కు వెళ్లండి.. నేను వస్తాను.. నాతో పాటు పొట్టి వెంకటేశ్వరరావు, రాజామౌళి కూడా వస్తారు' అని నమ్మించాడు. తండ్రీ, కూతురు వెళ్లి రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద ఎదురు చూశారు. అక్కడికి ఎవరూ రాకపోవడంతో మోసాన్ని గుర్తించి.. సంస్థ యజమాని సతీశ్ చంద్రగుప్తాను కలిసేందుకు ప్రయత్నించగా, అతడు కలువకుండా దాటవేత ధోరణి ప్రదర్శించాడు. దీంతో సతీశ్ చంద్ర వ్యవహారంపై ఆరా తీయగా, ఇలానే చాలా మందిని మోసం చేసినట్లు అచ్యుతా సింగ్ తెలుసుకున్నాడు. తాజాగా సతీశ్ చంద్ర గుప్తా, మార్కెటింగ్ ఏజెంట్ కరీంపై సైబరాబాద్ ఈవోడబ్ల్యూ విభాగంలో కేసు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# మీర్‌పేట రూటే సపరేటు

### సర్కారు భూముల్లో ఇంటి అనుమతులు

### ఎఫ్‌టీఎల్.. బఫర్‌జోన్లలో సైతం

### 'హైడ్రా' ఆదేశాలు బేఖాతర్

### మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇష్టారాజ్యం

### చెయ్యితడపకపోతే..ఫైల్ రిజక్ట్

బడంగ్‌పేట, అక్టోబర్ 3: మీర్‌పేట మున్సిపల్ అధికారులు నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. 'హైడ్రా' ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. సర్కారు, సీలింగ్, చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లు, శ్మశానవాటికలు, పార్కుల పరిధిలో ఇంటి అనుమతులు ఇచ్చేస్తున్నారు. ఈ విషయంలో మీర్‌పేట మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. సదురు కమిషనర్ ప్రభుత్వ భూములు, ఎఫ్‌టీఎల్, సీలింగ్ భూముల్లో ఇంటి అనుమతులు జారీ చేయడంపై ప్రజాప్రతినిధులు, ప్లానర్లు మండిపడుతున్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చింతల కుంట సర్వే నంబర్ 1/2లో ప్లాట్ నంబర్ 20 ప్లాట్ నంబర్‌లో 125.41 (స్క్వేర్ యార్డ్స్) సెప్టెంబర్ 13న ఇంటి అనుమతి ఇచ్చారు. జిల్లెలగూడ రాఘవేంద్రనగర్‌లో సీలింగ్ భూమిలో ఉన్న సర్వే నంబర్ 55,56లో (216 స్క్వేర్ యార్డ్స్) ఆగస్టు 1న అనుమతులు ఇచ్చారు. జిల్లెల గూడ రాఘవేంద్రనగర్ సర్వే నంబర్ 55, 56లో 194 (స్క్వేర్ యార్డ్స్) ఏప్రిల్ 27న అనుమతి ఇచ్చారు. టౌన్ ప్లానింగ్‌లో పనిచేస్తున్న కొందరు ఔట్ సోర్సింగ్ సిబ్బంది ద్వారా ఫైల్స్ చేయిస్తూ.. చెరువులు, సర్కారు భూముల్లో వారి ద్వారానే అనుమతులు జారీ చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. ముడుపులు చెల్లించని ఫైల్స్ రిజక్ట్ కావడంతో స్థానిక కార్పొరేటర్లు కమిషనర్‌తో గొడవ పడిన సందర్భాలూ ఉన్నాయి. అన్ని డాక్యుమెంట్లు సరిగా ఉన్నా.. కమిషనర్ ఇంటి నిర్మాణ అనుమతులు ఇవ్వడం లేదని ప్లానర్లు వాపోతున్నారు. కాగా, హైడ్రా సర్కారు స్థలాలు, చెరువుల్లోని ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో అనుమతులు ఇవ్వవద్దని ఆదేశాలు జారీచేసినా.. మీర్‌పేట మున్సిపల్ అధికారులు మాత్రం అక్రమ నిర్మాణాలకు ఊతం ఇస్తున్నారు.

### ఎప్పుడు ఇచ్చామనేది పరిశీలిస్తా: కమిషనర్ చంద్రశేఖర్

మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చింతల కుంటలోని సర్వే పంబర్ 1/2 ఇంటి అనుమతి ఇచ్చామా...? అయితే రెండు రోజుల తర్వాత టౌన్ ప్లానింగ్ అధికారి వస్తారు. వచ్చిన తర్వాత పరిశీలిస్తా. ఎప్పుడు ఇచ్చామనేది పరిశీలిస్తా. కమిషనర్లు ఎవరూ ఇచ్చారనేది తేదీలు చూసిన తర్వాత చెబుతా. సీలింగ్ భూమిలో ఎవరిచ్చారో టౌన్ ప్లానింగ్ వారు చూసుకోవాలి కదా.

# చెరువు కనిపిస్తే చాలు.. నో పర్మిషన్


### హైడ్రా కూల్చివేతలతో హెచ్ఎండీఏలో మారిన తీరు

### ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌తో సంబంధం లేకున్నా అనుమతుల నిరాకరణ

**ఎంకి పెండ్లి సుబ్బి చావుకొచ్చిందన్నట్లు హెచ్ఎండీఏలో అనుమతుల వ్యవహారం సాగుతున్నది. ఇన్నాళ్లు ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ఎన్ఓసీలను ప్రామాణికంగా తీసుకొని భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేసిన సంస్థ ప్లానింగ్ విభాగం... ఇప్పుడు జలవనరుల పరీవాహక ప్రాంతం కనిపిస్తే..హైడ్రా కూల్చివేతల పుణ్యానా..అనుమతులు ఇవ్వకుండా పక్కన పెట్టేస్తున్నది. అయితే ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లతో సంబంధం లేకున్నా.. చెరువు కనిపిస్తే చాలు.. అనుమతులను నిరాకరిస్తున్నారు. దీంతో అనుకున్న సమయానికి అనుమతులు రాక, భవనం పూర్తి చేసి ఓసీ చేతికి అందక నిర్మాణదారులు ఇబ్బందులు పడుతున్నారు.**

**-సిటీబ్యూరో, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ)**

నిర్మాణ రంగానికి ఇప్పుడు చెరువులు, కుంటలు, హైడ్రా గుబులు పట్టుకున్నది. ఇన్నాళ్లు ఇరిగేషన్ శాఖ ఇచ్చిన ఎన్ఓసీలను ప్రామాణికంగా తీసుకుని హెచ్ఎండీఏ అనుమతులు జారీ చేసింది. అయితే హెచ్ఎండీఏ అనుమతులు మంజూరు చేసిన నిర్మాణాలను కూడా హైడ్రా కూల్చివేయడంతో సమస్యలు పుట్టుకొస్తున్నాయి. బఫర్ జోన్, ఎఫ్టీఎల్ పరిధిలో ఉందని పలు నిర్మాణాలను నిర్ధాక్షిణ్యంగా కూల్చివేయడంతో ఇంటి యజమానులు, బిల్డర్లు హెచ్ఎండీఏను ఆశ్రయిస్తున్నారు. డెవలప్‌మెంట్ ఫీజుల రూపంలో లక్షలు వెచ్చించిన తర్వాత చెరువులు, కుంటల పేరిట నిర్మాణాలను కూల్చివేయడంతో కొత్తగా చేసుకున్న దరఖాస్తులను కూడా భూతద్దంలో పెట్టి చూస్తున్నారు. దీంతో సమీపంలో చెరువు లేదా కుంట, నాలా కనిపించిందంటే ఇక పర్మిషన్లు వచ్చే అవకాశమే లేదన్నట్లు అశాస్త్రీయమైన పరిస్థితులు హెచ్ఎండీఏలో వచ్చాయి. తాజాగా కొందరు నిర్మాణదారులు తమకు కలుగుతున్న ఇబ్బందులపై ప్లానింగ్ విభాగం ఉన్నతాధికారులతో చర్చించినట్లు తెలిసింది. అనుమ



తులు నిరాకరించడంతో కోట్లు వెచ్చించి చేపట్టిన ప్రాజెక్టులు నిలిచిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

### సమన్వయ లోపం నిర్మాణాలకు శాపం..

అవుటర్ రింగు రోడ్డు లోపల వరకు దాదాపు 2350 పైగా చెరువులు హెచ్ఎండీఏ పరిధిలో ఉన్నాయి. ఇందులో ఇప్పటివరకు 230 చెరువులకు మాత్రమే బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి తుది నోటిఫికేషన్ జారీ చేశారు. మిగిలిన 2100 చెరువులకు పూర్తి కావాలంటే ఇప్పట్లో అయ్యే పరిస్థితి లేదు. అయితే ఎఫ్టీఎల్, బఫర్ జోన్ విషయంలో ఇరిగేషన్, రెవెన్యూ, హెచ్ఎండీఏ శాఖల మధ్య సమన్వయ లోపం కనిపిస్తున్నది. దీంతో అధికారులు కూడా బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌తో సంబంధం లేకుండా చెరువు కనిపిస్తే చాలు అనుమతులను నిరాకరిస్తున్నారు. ఇదే ఇప్పుడు మార్కెట్‌పై ప్రతికూల ప్రభావానికి కారణమవుతున్నది. ముఖ్యంగా అక్టోబర్–డిసెంబర్ వరకు రియల్ ఎస్టేట్ రంగానికి సేల్స్ సీజన్‌గా చెబుతుంటారు. ఈ సమయంలోనే కొత్త ఇండ్లు, స్థిరాస్తులను ఎక్కువ మంది కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతుంటారు. మార్కెట్‌కు ఎంతో అనుకూలమైన ముహూర్తాల సీజన్‌లో అనుమతులు నిలిచిపోతే... క్రయ విక్రయాలపై తీవ్ర ప్రభావం చూపుతుందనే విమర్శలుస్తున్నాయి.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate

రీజినల్ ఆఫీస్ హైదరాబాద్ నార్త్
రికవరీ సెక్షన్, హైదరాబాద్, 1వ అంతస్తు, శాంతి థియేటర్ ఎదురుగా, నారాయణగూడ, హైదరాబాద్-500 029.

డిమాండ్ నోటీసు

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ (3)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద)**

దిగువ తెలిపిన రుణగ్రహీత/లు, సహ– రుణగ్రహీత & హామీదారులు బ్యాంక్ నుండి పొందిన రుణ సదుపాయాల అసలు మొత్తం మరియు వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనారని మరియు సదరు రుణాలు నిరర్థక ఆస్తులు (NPA) గా వర్గీకరించబడినవని ఇందుమూలముగా తెలియజేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద వారికి చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసులు జారీచేయబడినవి, కానీ అవి అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ బహిరంగ నోటీసు రూపంలో వారికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

| రుణగ్రహీతలు/హామీదారుల పేరు /NPA తేది | తనఖాపెట్టబడిన ఆస్తి వివరణ | బకాయి మొత్తం |
|---|---|---|
| **శ్రీమతి ఎరసి శిరీష భర్త డి.రజినికాంత్ రెడ్డి,** నివాసం: ఇం.నెం.7-1-621/566/ఎఫ్/102, ఎస్ఆర్ నగర్, హైదరాబాద్-500 038. NPA తేది: 13.09.2024 శాఖ: అమీర్‌పేట్-I (0648) | **టైటిల్ హోల్డర్ పేరు: శ్రీమతి ఎరసి శిరీష భర్త డి.రజినికాంత్ రెడ్డి.** **ఆస్తి-1:** S R నగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం వద్ద గల నెం.B13/F1 మరియు మున్సిపల్ నెం.7-1-621/565, MIG ఫ్లాట్ నెం.B13/F2, MCH నెం.7-1-621/565/2, B13/F3, "A", MCH నెం.7-1-621/565 (B13F3) మరియు MIG ఫ్లాట్ నెం.B13/F4, MCH నెం.7-1-621/565/4 కలిగిన ఆవరణలో 375.77 చ.గజాలలో 34.16 చ.గజాలు విస్తీర్ణపు భూమి UDSతో కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో సహా, 1800 చ.అ. విస్తీర్ణం, 2వ అంతస్తులో ఫ్లాట్ నెం.201 యావత్తు, **సరిహద్దులు: ఫ్లాట్ నెం. 201 సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ. డాక్యుమెంట్ నెం.1134/2020 ద్వారా రిజిస్టర్డ్ సేల్ డీడ్ రిజిస్టర్ అయినది, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, సంజీవ రెడ్డి నగర్, హైదరాబాద్ వద్ద రిజిస్టర్ అయినది. **ఆస్తి-2:** S R నగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం వద్ద గల నెం.B13/F1 మరియు మున్సిపల్ నెం.7-1-621/565, MIG ఫ్లాట్ నెం.B13/F2, MCH నెం.7-1-621/565/2, B13/F3, "A", MCH నెం.7-1-621/565 (B13F3) మరియు MIG ఫ్లాట్ నెం.B13/F4, MCH నెం.7-1-621/565/4 కలిగిన ఆవరణలో 375.77 చ.గజాలలో 34.16 చ.గజాలు విస్తీర్ణపు భూమి UDSతో కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో సహా, 1800 చ.అ. విస్తీర్ణం, 3వ అంతస్తులో ఫ్లాట్ నెం.301 యావత్తు, **సరిహద్దులు: ఫ్లాట్ నెం. 301 సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ. డాక్యుమెంట్ నెం.1135/2020 ద్వారా రిజిస్టర్డ్ సేల్ డీడ్ రిజిస్టర్ అయినది, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, సంజీవ రెడ్డి నగర్, హైదరాబాద్ వద్ద రిజిస్టర్ అయినది. | రూ. 71,29,060.65 తదుపరి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు మరియు వ్యయాలతో సహా |

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సర్వీస్ కొరకు చర్యలు చేపట్టబడుతున్నవి. ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని చెల్లించవల్సిందిగా పై రుణగ్రహీత(లు) మరియు/లేదా వారి హామీదారు(లు) (వర్తించు విధంగా)లను ఇందుమూలముగా కోరడమైనది. లేని యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు చేపట్టబడతాయి.

తేది: 17-09-2024, ప్రదేశం: హైదరాబాద్. అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**ఓం శివదుర్గా జ్యోతిష్యం**

★ వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085 NT-331742

**కేరళ మహం మాంత్రికుడు**

★ కేరళ మహం మంత్రికుడు స్త్రీ పురుష వశీకరణ స్పెషలిస్ట్ పండిత్ విశ్వరాజ్ : భార్యాభర్తల కలహాలు, శత్రు నాశనం, ప్రేమ సమస్యలు & మీ ఎటువంటి సమస్యలకైనా 5 గంటల్లో 100% పరిష్కారం. ఫోన్‌లో పరిష్కారం చేయగలరు. 8121931984. NT-334815

**GOLD FINANCE**



★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335055

**DASARA OFFER**

★ Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516. NT-333073

**TOURS & TRAVELS**



★ మహాదేవ టూర్స్: 12/10 సోమనాథ్ + 3 జ్యోతిర్లింగాలు 8 డేస్; 06/11 కార్తీకంలో కాశీ యాత్ర 9 నిద్రలు; 25/11 రామేశ్వరం యాత్ర 25 డేస్; 16/11 కామాఖ్య యాత్ర 7 డేస్; 10/12 సిమ్లా, మనాలి + నవదేవీలు @ 9908844377. NT-336721

**PLOT FOR SALE**



★ నాగార్జునసాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం: రూ. 8,990/- DTCP అప్రూవల్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 5 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. Ph: 9014297729, 8919631310. NT-333139

★ Yapral Near Durgamma Temple, 135 Sq.yds., East Face, Bore & Electricity is available. Plots Size: 30 x 41, 20 Ft. Road. Plz. Contact: 9849606836, 9100278027. NT-334809

★ విజయవాడ హైవే ఫేసింగ్, చౌటుప్పల్, RRR దగ్గర HMDA 17,500/- గజం, DTCP 8,500/- గజం మరియు ఫాంల్యాండ్స్ 121 గజాలు 6 లక్షలు మాత్రమే. ఫోన్: 8688114785. NT-331727

**WANTED**



★ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో Sales & Door to Door మార్కెటింగ్ చేయడానికి Males & Females కావలెను. Quali: Inter, Degree. మంచి Salary + కమీషన్. Office: Uppal. 8341205679. NT-336719

★ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ: 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-333138

★ సోమాజిగూడ ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు అనుభవజ్ఞులైన డ్రైవర్లు కావలెను. మంచి జీతం కలదు. PF మరియు ESI సౌకర్యం కలదు. సంప్రదించగలరు. 9154638558. NT-338852

**CHANGE OF NAME**

★ I, INDRANI KAUSHIK, D/o. Santlal Sharma. I was Married to Mr. Ashok Kumar, S/o. Sri Satyanarayan Sharma and after Marriage My Name was Changed from "INDRANI KAUSHIK, D/o. Santlal Sharma" to "INDRANI BHARDWAJ, W/o. Ashok Kumar". NT-355075

★ I, THURPU NARSIMULU, S/o. Sangaiah of R/o. Beeramguda, Hyderabad, have Changed My Name THURPU NARSIMLU to THURPU NARSIMULU for all future purposes. NT-26207

★ I, VODAPELLY SRILATHA, W/o. Vodapelly Srinivas, R/o. H.No. 5-71, Vill: Kamareddygudem, Mandal: Devaruppula, Dist: Jangaon, Telangana State-506 302. Change of My Name RAPARTHI NAGAMANI to VODAPELLY SRILATHA. NT-336727

★ I, MURALI, S/o. Setla Suresh, R/o. H.No. 2-3-70/A/12, Govind Nagar, Amberpet, Beside Ashoka Function Hall, Hyd-500 013, have Changed My Name from MURALI to SETLA MURALI, S/o. Setla Suresh for all purposes. NT-333074

★ I, S.RAMBAI, W/o. Setla Suresh, R/o. H.No. 2-3-70/A/12, Govind Nagar, Amberpet, Beside Ashoka Function Hall, Hyd-500 013, have Changed My Name from S.RAMBAI to SETLA RAMBAI, W/o. Setla Suresh for all purposes. NT-PB

★ I, KOPPULA ROJA, D/o. Badha Srinivas, R/o. Plot No. 56, New Devi Gayatri Nagar Colony, Road No. 1, Near Krishna Hospital, 500 097-Hyderabad, have Changed My Name to BADHA ROJA. NT-38271

**CHANGE OF NAME**

★ I, MANIKBAI, W/o. Chandrakant Pachal, R/o. H.No. 3-258/3, Sri Ram Colony, Balapur Jalpally, Jalpalle, KV Ranga Reddy-500 005, TG, have Changed My Name from MANIKBAI (As per My SSC Certificate) to KAVESRI CHANDRAKANT PANCHAL (As per My Aadhar) vide Affidavit Dt: 03-10-2024 duly signed by P.Raveendranath, Adv. & Notary. NT-334823

★ I, VEMULA RAJESHWARY, W/o. Vemula Venugopal, R/o. H.No. 4-122, Thungathurthi (V&M), Suryapet Dist., T.S. My Name is before Marriage NANDHANOORI RAJESWARI and its Changed after Marriage as VEMULA RAJESHWARY. NT-338866

**LOST**

★ I, PURI SWAYAM PRAKASH, S/o. Puri Chinna Balraju, R/o. Flat No. 408, B Block, TNR Sulakshana, Laxminarasimhapuri Colony, Hastinapuram, Rangareddy District. I have Lost the Original Sale Deed bearing Registered Document No. 1608/2021, while travelling by Auto from Bandlaguda to Saidabad. If found, pls. Contact me: 8985800624. NT-335074

★ I, VUTLA SRINIVASA RAO, S/o. Vutla Chiranjeevulu, R/o. Flat No. F-408, 4th Floor, Sri Prabhasam Dynamic Enclave-2, LIG, Bombay Colony, BHEL, Ramachandrapuram, Hyd-502 032, T.S. Lost My Original Passport bearing No: E1558253, Date of Issue: 10-04-2002, Date of Expiry: 09-04-2012, issued at Visakhapatnam while travelling from My Residence Ramachandrapuram to BHEL Junction. If anybody found, please Cont: 9440146994. NT-338774

★ I, BAINDLA YADAGIRI, S/o. Late Baindla Boguraiah, R/o. H.No. 3-24, W.S. Colony, Hyderabad, T.G., have Lost Original Sale Deed wide Doc.No. 12562/1089, Registered at Sub-Registrar Office, Ranga Reddy, while travelling from KPHB to Nizampet. Anybody found, Contact: Baindla Yadagiri, 9849930138. NT-338865

★ నా భర్త కంచి భూషన్‌రాజు, S/o. దైవాదీనం పేరిట ఉన్న నా స్వంత ప్లాట్ నెం. 145, సర్వే నెం.లు: 507, 508, 509, 510 & 511 నందుగల మహతి టౌన్‌షిప్, గంగాధర్‌పల్లి (గ్రా), బాలానగర్ (మం), మహబూబ్‌నగర్ (జి)కు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ రామంతాపూర్ ఇంటిని ఖాళీచేస్తూ L.B.నగర్ ఇంటికి వెళ్తున్న సమయంలో పోయినది. కాబట్టి, పై వివరాలుగల డాక్యుమెంట్ కాపీ ఎవరికైనా దొరికినచో, క్రింది చిరునామాకు తెలుపగలరు: దాసరి వాణి, W/o. Late కంచి భూషన్‌రాజు, # 3-11-120/1, ఫ్లాట్ నెం. 203, శ్రీ సాయి రెసిడెన్సీ, రోడ్ నెం. 2, RTC కాలనీ, Opp: కామినేని హాస్పిటల్, L.B.నగర్, హైదరాబాద్–500 074, Mobile: 9063896958. NT-338775

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.